నమస్తే తెలంగాణ

# తెలంగాణ జైత్రయాత్ర 2023

హైదరాబాద్ | బుధవారం 15 నవంబర్ 2023 www.ntnews.com

గ్యారంటీలంటున్న కాంగ్రెస్
కాకమ్మ కథలను నమ్మకండి
బీసీ మంత్రాన్ని జపిస్తున్న బీజేపీ
బూటకపు మాటలను నమ్మకండి

ప్రతిఒక్కరూ కదలండి
ప్రభంజనంగా మారండి
సంక్షేమ సర్కార్‌కు ఓటెయ్యండి
-ఏ.నాగేశ్వరరావు

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

• పాడుబడిన గుమ్మం




తెలంగాణలో ప్రత్యేక నగరం ఖమ్మం. గతమెంతో ఘనంగా ఉన్నా.. ఖమ్మం నగరపాలక సంస్థ భవనాన్ని చూస్తే పాడుబడిన గుమ్మం కనిపించేది. దీని దుస్థితినే మార్చలేని గత పాలకులు.. నగర అభివృద్ధికి ఏ మేరకు పాటుపడ్డారో ఊహించవచ్చు. తమ సమస్యలతో నగర పాలక సంస్థ తలుపు తట్టడానికి వచ్చిన ప్రజలు ఏం ముట్టుకుంటే ఏం మీద పడుతుందో అని భయపడే పరిస్థితి. ఇక గంటల తరబడి ఈ పాడుబడిన భవనంలో ఉండే ఉద్యోగుల మనఃస్థితి ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు.

• అభివృద్ధికి గమ్యం




కొత్త రాష్ట్రంలో పరిపాలనే కాదు, పాలన అందించే కేంద్రమూ గొప్పగా ఉండాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం. అందుకే పాలనా భవనాలను అభివృద్ధికి అద్దంలా తీర్చిదిద్దారు. నాలుగు ఎకరాల ప్రాంగణంలో రూ.22 కోట్లతో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనాన్ని నిర్మించారు. ఈ ఆధునిక హర్మ్యంలో ఒకేసారి 150 మంది కూర్చొనే విధంగా నవీన హంగులతో సమావేశ మందిరం కూడా ఉన్నది.

ఫన్‌టాస్టిక్

## ఆ ఒక్కటీ... అంతే!

'నామినేషన్‌ల గడువు ముగిసింది. స్క్రూటినీ పూర్తయింది. పోలింగ్ తేదీ కూడా వస్తున్నది. ఇంకా మన కమలం ఎన్నికల ప్రణాళిక బయటకు రాలేదు. కంగారుగా ఉంది.'

'కంగారు నీకెందుకు బండన్న?'

'నాకు కాకుంటే కంగారు ఇంకెవరికి ఉంటుంది. మోడీ బీసీ సీఎం అన్నప్పటి నుంచి శాసనము ద్వారా నిర్మితమైన... అంటూ సాగే సీఎం ప్రమాణ పత్రాన్ని బట్టీ కూడా పడుతున్నాను. ప్రమాణ స్వీకార పత్రం చాలా కష్టం. అడగడం మరిచాను. ప్రమాణ స్వీకారం తెలుగులోనే చదవాలి కదా? నెల రోజులు కష్టపడితే కానీ తెలుగు పత్రాన్ని సగం బట్టీ పట్టలేక పోయాను. ఇంగ్లిష్ అంటే చస్తాను.'

'సీఎం .. సీఎం అని నినాదాలు చేస్తే ఉన్న అధ్యక్ష పదవి ఊడింది. అలా పిలవద్దు అని మీరే కదన్నా బహిరంగ సభలో చెప్పింది. ఆ తర్వాతనే కదా... నేను కష్టమైనా సరే అని సీఎం పదవి తీసుకోవడానికి సిద్ధమయ్యాను. తీరా ఇప్పుడు మీరూ పోటీనా?'

'ఇదిగో ఈటల తెలివి నీ ఒక్కడి సొత్తే అనుకోకు. అక్కడ ఇలాంటి తెలివి తేటలే చూపిస్తేనే బయటకు పంపించారు. మా పార్టీలో ఆశ్రయం పొందావు. మొన్నొచ్చిన నీకే అంత ఆశ ఉంటే ... పార్టీలోనే చెడ్డీ వేసుకొని తిరిగిన ఈ బండన్నకు ఎంత ఉండాలి. సీఎం .. సీఎం అని అరవద్దు అని చెప్పాను కానీ, సీఎం పదవి వద్దు అనలేదు. నేనూ నువ్వే కాదు. మీటింగ్ హాలులో ఉన్న పది మంది సీఎం రేస్ లో ఉన్నవాళ్లే. తాదూర గంత లేదు మెడకు ఓ డోలు అన్నట్టు... మనకే దిక్కు లేదు. మన తోక పట్టుకొని పోటీ చేస్తున్న ఎనిమిది మంది



జనసేన వాళ్ళు కూడా సీఎం రేస్ లో ఉన్నారు. లాటరీ టికెట్ కొన్నవాళ్లంతా కోటి తమకే వస్తుంది అని ఆశిస్తారు. ఫలితాలు వచ్చాకే లాటరీ ఎవరికో తేలుతుంది. అప్పటివరకు ఆశిస్తే తప్పు లేదు. మన కమలంలో గెలుపు కూడా లాటరీ లాంటిదే. గెలుపే లాటరీ అయినప్పుడు సీఎం పోస్ట్ కూడా లాటరీలా ఆశ పడితే తప్పేమిటి?'

'ఆశ పడితే తప్పులేదు కానీ, అసలు పోటీయే చేయని కిషన్ రెడ్డన్న అందరికన్నా ఎక్కువ ఆశిస్తున్నాడు. ఏమంటావు కిషనన్న?'

'పోటీ చేసిన వారే సీఎం కావాలి అనిలేదు. ఉత్తర్‌ప్రదేశ్‌లో యోగి సీఎం అయినప్పుడు అసెంబ్లీకి పోటీ చేశాడా? లేదు కదా? నేనూ అంతే. ప్రతివాడికీ తాను సీఎం ఎందుకు అవ్వచ్చు అన్న విషయంలో ఒక వాదన ఉంటుంది. అది మరచిపోకండి.'

'ఏంటోయ్ కార్యకర్తా... నువ్వూ పోటీలో ఉన్నావా?'

'ఇందులో నవ్వుకోవడానికి ఏముంది సార్? పోటీ పడితే తప్పేముంది. ఇక్కడ పార్టీ ఆఫీస్‌లో మీ అందరికన్నా నేనే ఎక్కువ సమయం ఉంటాను. సీఎం అయ్యే అవకాశం మీకెంత ఉందో నాకూ అంతే ...'

'అంటే ?'

'అంటే సంగతి తర్వాత. ఈ సారి ఎన్ని సీట్లు రావచ్చు. పోయిన సారి రాజాసింగ్ ఒక్కరే లింగు లిటుకుమంటూ గెలిచాడు. ఈ సారి సింగ్‌ను కూడా ఓడిస్తామంటున్నారు.'

'అదే ఆలోచిస్తున్నా?'

'ఏదీ?'

'ఒక్కరు కూడా గెలిచే అవకాశం లేనప్పుడు ఎన్నికల ప్రణాళిక విడుదల చేయడం అవసరమా... అని. అందుకే ఇప్పటివరకు విడుదల చేయలేదు. గత ఎన్నికల్లో మనమంతా ఓడిపోతే రాజాసింగ్ ఒక్కరు గెలిచారు. ఈ సారి అలా కాకుండా, అంతా ఒకే మాట మీద నిలబడాలి!!'

'అంటే రాజాసింగ్ కూడా..?!'

'అంతేగా...'

■ మురళి

ద లీడర్..




## కార్మిక క్షేత్రంలో ప్రభవించిన నేత

• ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ప్రస్థానం
• ముఖ్యమంత్రి ఆశీస్సులతో సంగారెడ్డి అభివృద్ధి

*ఒకప్పుడు ఆయన ట్రేడ్ యూనియన్ నాయకుడు. కార్మికుల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారు. మున్సిపల్ చైర్మన్‌గా విజయదుందుభి మోగించారు. నిత్యం జనం మధ్యనే ఉంటారు. ప్రతిరోజూ తన నివాసానికి వచ్చే ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తారు. సమస్యలు అడిగి తెలుసుకుంటారు. వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతూ అందరిచే శభాష్ అనిపించుకుంటున్నారు హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్.*

**చింతా ప్రభాకర్‌ది** సామాన్య మధ్యతరగతి కుటుంబం. 25 ఏండ్ల క్రితమే ట్రేడ్ యూనియన్‌లో అడుగు పెట్టారు. స్పిన్నింగ్ మిల్లు యూనియన్ అధ్యక్షుడిగా పనిచేశారు. కార్మికుల పక్షాన పోరాటాలు చేశారు. వారి గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. 1995లో సదాశివపేట మున్సిపల్ చైర్మన్‌గా విజయదుందుభి మోగించారు. కార్మిక నేత, మున్సిపల్ చైర్మన్‌గా జనం మధ్యనే ఉంటున్న చింతా తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. ప్రజలతో కలిసి ఎన్నో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 2012లో ఉద్యమ సారథి కేసీఆర్ సదాశివపేటలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆ సభలోనే ప్రభాకర్ గులాబీ కండువా కప్పుకున్నారు. అప్పటి నుంచి ఉద్యమంలో పాల్గొంటూ తనదైన శైలిలో ప్రజలకు చేరువయ్యారు.

**ప్రతిభకు పట్టం..**

2009 అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి నుంచి పోటీ చేసిన ఆయన ఓటమి పాలయ్యారు. 2014లో ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికల్లో టీఆర్‌ఎస్ నుంచి పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ప్రజల మధ్యనే ఉంటున్న చింతా ప్రభాకర్‌ను సీఎం కేసీఆర్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు.



పద్మశాలి కమిటీ హాల్‌కు భూమిపూజ

• **ముఖ్యమంత్రి ఆశీస్సులతో అభివృద్ధి..**

**గెలిచినా.. ఓడినా..** ప్రజాక్షేత్రంలోనే ఉంటున్నారు ప్రభాకర్. ఎమ్మెల్యేగా లేనప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. సంగారెడ్డికి మెడికల్, నర్సింగ్, లా కాలేజీలు మంజూరు చేయించారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచారు. బాధితుల వివరాలు తెలుసుకొని వారికి కావలసిన నిత్యావసర వస్తువులు, మందులు పంపిణీ చేశారు. ఎన్నికల్లో సంగారెడ్డి ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ తరఫున పోటీలో ఉన్నారు. కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ధీమాతో ఉన్నారు.

నర్సంపేట నగారా

## ప్రగతి పూదోట ..నర్సంపేట



గోదావరి జలాలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది

### రేవూరి, దొంతి పాలనలో వెనుకబాటు

### పెద్ది గెలుపు.. అభివృద్ధికి మలుపు

ఐదేండ్లు.. కేవలం ఐదేండ్లలో అరవై ఏండ్ల వెనుకబాటును రూపుమాపవచ్చని.. అభివృద్ధి బాట పట్టించవచ్చని నిరూపించారు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి. అన్ని వనరులు ఉన్నా గత పాలకుల అలసత్వం కారణంగా అభివృద్ధికి నోచుకోని నర్సంపేటకు కొత్త కాంతులను తీసుకువచ్చారు. సర్కారు విద్య, వైద్యాన్ని ఇక్కడి ప్రజలకు చేరువ చేశారు. కలలో కూడా సాధ్యం కాదనుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంజూరు చేయించారు. ఆయన కృషి ఫలితంగానే పాకాల చెరువుకు గోదావరి జలాలు వచ్చాయి. రెండు పంటలకు సాగునీరు అందుతున్నది.

**₹350** కోట్లతో జాతీయ రహదారుల కనెక్టివిటీ రోడ్లు, రూ.53 కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్లు, దాదాపు రూ.80 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లు, రూ.65 కోట్లతో అంతర్గత సీసీ రోడ్లను మంజూరు చేయించారు.

రాష్ట్రంలోనే మొదటిసారిగా నర్సంపేటలో 12,600 ఇండ్లకు పైప్‌డ్ నేచురల్ గ్యాస్ సరఫరా

**₹80** కోట్లతో లక్ష మెట్రిక్ టన్నుల గోదాంల నిర్మాణం.

• 29 రైతు వేదికలు నిర్మించారు. సబ్సిడీపై 600 ట్రాక్టర్లను పంపిణీ చేశారు.
• 50 వేల మంది రైతులకు రూ.37.50 కోట్లతో సబ్సిడీపై యంత్రాలను అందించారు.
• రూ.16 కోట్లతో దళితులకు సబ్సిడీపై పాడి గేదెల పంపిణీ చేపట్టారు.

రూ.50 కోట్లతో నర్సంపేట పట్టణంలో మౌలిక వసతులు కల్పించారు.

ఐదువేల మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి, మిషిన్లు అందిస్తున్నారు.

• 610 మంది మత్స్యకారులకు 610 ద్విచక్రవాహనాల పంపిణీ
• రూ.15 కోట్లతో 33 కుల సంఘాలకు భవనాల నిర్మాణం.
• 61 హ్యాబిటేషన్లలో 8,334 మందికి పోడు పట్టాల పంపిణీ.

**నర్సంపేట** నియోజకవర్గంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి మూడుసార్లు, దొంతి మాధవరెడ్డి ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న ఈ ఇద్దరు నేతలు కలిసి నర్సంపేటను ఇరవై ఏండ్లు పాలించారు. ఐదేండ్ల కింద పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యే వరకు ఈ నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా ఉండేది. ఆ పాపంలో ఈ ఇద్దరు నేతలదే ప్రధాన పాత్ర. తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి 2018 ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో నియోజకవర్గంలో అభివృద్ధి మొదలైంది. గత ఎమ్మెల్యేలు అనేక హామీలు ఇచ్చి గెలిచాక మరిచిపోయారు. వీరు ఇచ్చిన హామీలను కూడా పెద్ది నెరవేర్చి చూపించారు. ఈ ఐదేండ్ల కాలంలో నియోజకవర్గం పురోగతి సాధించింది. సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గానికి నిధుల వరద పారించారు. దీంతో నర్సంపేట అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నది. జిల్లా కేంద్రం కాకపోయినా జిల్లా కేంద్రానికి ఉండాల్సిన అన్ని సౌకర్యాలను నర్సంపేటకు కల్పించడంలో సుదర్శన్‌రెడ్డి సఫలమయ్యారు.

• **నర్సంపేటకు జలకళ**

ఐదేండ్ల కింది వరకు నర్సంపేటలో సాగునీటి కొరతతో రైతన్నలు అనేక ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్సారెస్పీ కాల్వలకు నీరు రాక పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయాయి. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక మరమ్మతులు చేయించారు.

**అడ్డంకులను** తొలగించి కాల్వల్లో నీరు పారేలా, సాగునీటి కొరత తీరేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఈ కాల్వలకు జలకళ ఉట్టిపడుతున్నది. రామప్ప పాకాల చెరువు, రామప్ప రంగాయ చెరువుకు జలవనరులను తెస్తామని ప్రతి ఎమ్మెల్యే హామీ ఇచ్చి చేతులెత్తేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మాత్రం ఈ హామీని సుసాధ్యం చేసి చూపించారు. రూ.590 కోట్లతో పనులు చేపట్టి గోదావరి నీటితో ఈ చెరువులకు శాశ్వత జలాలను తీసుకొచ్చారు. దీంతో ఈ చెరువుల కింద ఆయకట్టుకు ఇప్పుడు రెండు పంటలకు సరిపడా నీరు అందుతున్నది. అవసరమైన చెక్‌డ్యాంలు, వంతెనలు నిర్మించారు. ఇరిగేషన్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేయించారు. రూ.12 కోట్లతో రైతులకు సబ్సిడీపై విద్యుత్ మోటర్లను అందించారు. రూ.66 కోట్లతో మిషన్ కాకతీయ పథకం కింద 270 చెరువులను బాగుచేయించారు.



పాకాల,రంగాయ ప్రాజెక్టు

• **మెడికల్ కాలేజీ మంజూరు**

**కేసీఆర్** ప్రభుత్వం తెలంగాణలో తెల్లకోటు విప్లవానికి నాంది పలికింది. అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. వరంగల్ జిల్లాకు నర్సంపేట కేంద్రం కాకపోయినప్పటికీ ఇక్కడ మెడికల్ కాలేజీ ఏర్పాటు అవసరాన్ని పెద్ది సుదర్శన్‌రెడ్డి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రూ.182 కోట్లతో మంజూరు చేయించారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా రూ.66 కోట్లతో జిల్లా ప్రభుత్వ దవాఖాన ఏర్పాటుకు కృషి చేశారు.

**దవాఖానను** 450 పడకలుగా అప్‌గ్రేడ్ చేయించడంతో పాటు క్రిటికల్ కేర్ యూనిట్, బ్లడ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయించారు. రూ.12 కోట్లతో తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో 49 పల్లె దవాఖానలను నెలకొల్పారు. విద్యారంగంలోనూ విశేషంగా అభివృద్ధి చెందింది. ఇక్కడికి హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్, సైనిక్ స్కూల్‌ను మంజూరు చేయించారు. బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాల, గురుకుల కళాశాల, స్కూల్, మైనారిటీ బాలికల కళాశాల, గురుకుల హైస్కూల్, ఎస్సీ, ఎస్టీ గురుకులాలను తీసుకువచ్చారు.

జలసవ్వడి



## మల్లన్న గండి.. చూద్దాం రండి!!

'పల్లె పల్లెనా పల్లేర్లు మొలిచే తెలంగాణలోనా.. మన పంట చేలలోనా..', 'పల్లె కన్నీరు పెడుతోందో..' ఒకనాటి తెలంగాణ పల్లెల దుస్థితికి అద్దం పట్టిన పాటలివీ. కరువు కాటకాలకు కేరాఫ్ అప్పటి మన పల్లెలు. ఉమ్మడి పాలనలో ఉన్నదంతా అమ్మి.. పొట్ట చేతబట్టుకొని బతుకుదెరువు కోసం పట్టణానికి బైలెల్లిన పల్లెలెన్నో. ప్రాజెక్టులన్నీ ఆంధ్రకు కట్టబెట్టి.. తెలంగాణను ఎండబెట్టారు ఆనాటి పాలకులు. అప్పటి నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన గులాబీ జెండా మన నీళ్లు మనకే దక్కేలా చేసింది.

**నదీ జలాలను** చెరువులకు మళ్లించి తెలంగాణను సస్యశ్యామలం చేసింది. చేనూచెల్కలు సాగులోకి వచ్చాయి. నాటి నెర్రెలు బారిన నేలలోనే నేడు రతనాలు పండుతున్నాయి. దానికి సజీవ సాక్ష్యమే జనగామ జిల్లా ఫతేపూర్ సమీపంలోని మల్లన్న గండి రిజర్వాయర్ పరీవాహక ప్రాంతం. కొండలు, కోనలు పచ్చటి పొలాల మధ్యలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ జలాశయం టూరిస్టు స్పాట్‌గా ప్రాచుర్యం పొందింది. నిండుకుండలా ఉన్న ఈ జలాశయం కింద ఘనపురం స్టేషన్, నర్మెట్ట, చిల్పూర్ తదితర చుట్టుపక్కల మండలాల ప్రజల సాగునీటి కష్టాలూ తీరాయి.

■ భారత అవినాశ్

